# సుదర్శన చక్రం

పిల్లలూ మీరు సుదర్శన చక్రం పేరు వినే ఉంటారు కదా..అది శ్రీ మహావిష్ణువు వారి ఆయుధం. దానితో ఆయన దుష్ట శిక్షణ చేస్తూ ఉంటాడు. కానీ అది ఆయన వద్దకి ఎలా వచ్చిందో తెలుసా ? అది శివ ప్రసాదితం.

సరే ఆ కథ ఏమిటో ఇప్పుడు చూద్దామా ?



విష్ణుమూర్తి ప్రతీ రోజూ మానస సరోవరంలో ఉన్న సహస్ర కమలాలను కోసి శివుడికి, ఆయన అనుగ్రహం కోసం పూజ చేసే వాడు.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఒక నాడు శివుడు విష్ణువుని పరీక్షించటం కోసం వేయి కమలాలలో ఒక దానిని తగ్గించాడు. విష్ణువు అది సహస్రనామ పూజాంతంలో చివరి నామం చదువుతూ శివుడి పాదాల పై ఉంచడానికి కమలం లేకపోవటం గమనించాడు. మరి వెళ్ళి ఇంకో కమలం తీసుకుని వద్దాము అంటే పూజ అయ్యేంతవరకు లేవటానికి వీలు లేదు.

అప్పుడు విష్ణుమూర్తి ఆ పూజని ఎలాగయిన పూర్తి చెయ్యాలి అనే భక్తి భావంతో తన కంటిని ఒక దానిని ఊడ పెరికి సహస్ర కమలంగా శివుడికి అర్పించి పూజ ముగించాడు.

ఆ అనన్య సామాన్యమయిన భక్తికి ఆ భోళా శంకరుడు సంతోషించి ప్రత్యక్షమయి వరం కోరుకోమని అన్నాడు. అప్పుడు విష్ణుమూర్తి "పరమశివా - దేవతలు రాక్షసుల బాధలను ఓర్చుకోలేకుండా ఉన్నారు. వారిని రక్షించు"అని కోరుకొన్నాడు.

అప్పుడు పరమ శివుడు ఆయనకి సుదర్శన చక్రం ప్రసాదించాడు. దానితో ఆయన , దేవతలకు రాక్షసుల బాధ వదిలించాడు.

అదర్రా పిల్లలూ సుదర్శన చక్ర కథ

**Keywords: mAnasa sarOvaram, sahasra kamalam, sahasranAmam, sudarSana chakram, bhOLA SnkaruDu, Siva vishNu, sudarshana chakram**



PDF created with pdfFactory trial version www.pdffactory.com